అసూరకుమారులాగనినుడీ। ఆదరముమీర॥అసూర॥
రసోత్తరముదీనిసావధానము। సంతసంబెడబొసంగదెల్పెద
॥నసూర॥

౧. ఘనులయ్యు నిండ్లలోమనవారూ। చేకొన్న వెర్రితనమూ నే
మంచుచూడుడు మీరుకనియు కనియు నెరుగక సంసారమెఘ
నమని మేలువిఘాతముజేతురు॥అసూర॥

౨. నానా యోనులయంకూజన్మించీ। గర్భానరకాది। నానా
దురవస్థాలనుభవించీ। తా ఘోరేంద్రమండైననునిలుకడ। లేని
యొడలసుఖలేశమేమిగను॥అసూర॥

3. స్నేహపాశములలోనా దగిలీ। అజితేంద్రియుండై। మో
హమంతంతకును మిగిలీ। శ్రీహరి నెపుడును చింతించనివాడే
హేతువచే నెరుగుముక్తియని॥అసూర॥

౪. పూనీద్రవ్యాశాపడువలేకా। అది మొదవుటకూయుజువైనా
మార్గములయందుబోకా। స్తేననావికకృపాణ జీవులవిధాన
ప్రాణహానికైనదలకరు॥అసూర॥

౫. ఇలనూశుభమేది యశుభమేదీ। తలపొయ్యసర్వముకలలో
నివార్తయనుచునూధీ। తలపున కురుమద్దాలి వెంకటాచలదా
సహృదయ। నిలయునిగనవలె॥అసూర॥

కాంబోదిరాగం—ఆది 2

మరియు హావినుడీ ఘోరాకు మారులారా। సరసముగనుండ

దీసంసారులువర్తించు వేంరా॥మరియునూ॥

౧. సలలితసరససల్లాప। సహితులై ప్రియురాండ్రతోడా। గలసిచేకొనెడిరహస్యకలిత। భోగములూ। అలరవచ్చిరానీమాటలాడుచుముద్దుజూపుచుం। మెలగెడుబిడ్డలను జూచీవలలజిక్కితోలగాలేదూ॥మరియు॥

౨. తలపులోనా మెలగవ చెలులూ। తలిదండ్రులన్నదమ్ములునూ బలసియెల్లెడనున్న చుట్టపక్కములునూ। వలయుసిరి సంపదలతోడా। వెలయుగృహగోపురములునూ। తలచితలచి విడువలేక। తల్లడిల్లుచూనుండూరు॥మరియు॥

౩. కామతృప్తి లేకవ్యర్థ। కర్మములనాదరింపుచు। వ్యామోహలాభములకైనా। యాసమొందుచూ। వేమరూశ్రీకురుమద్దాలీ। వెంకటాచలదాసుని వలెనూ। శ్రీమదంతర్వేదినరహరిస్వామినీగొలువగవలెనూ॥మరియు॥

భైరవిరాగం—ఆది రూ

యందుకయ్యామనకీ సంసారుల। పొందుకాలులారా॥
మందమతినిభ్రమజెందియందునాచెందకెచెడుటకాకదాపట॥

౧. ఆపరానిజింహ్వాలగుహ్యాంబుల। చాపలంబున దురంతమోహసం। తాపమొందుచున్ననునిదివదలుట। కోపరింతపాపకకర్మమేముకో॥యం॥

౨. ఆయువంతయు కుటుంబపోషణమే। జేయుటకై ధారబో

యచుపిసిని। కాయలోని ఫ్రురువుచందమునభవ। తోయధిని మునిగిత్రోవయుసంగరు॥యం॥

౩. పండితులయ్యును పరమెరుగకనీ। తండుమనకునహి। తుండీతండుహి। తుండనుచు భేద బుద్ధిజేయుచు। నుండెదరు వివేకలేశమును లే కెందుకయ్యా॥యసం॥

౪. సర్వజగమునందువిష్ణు తేజము। బర్వి వెలుగుటింతగనుగొననీ। పూర్వ దేవతలతోసహవాసము। సర్వదాపనికిరాదువదలుడు॥యం॥

౫. వేమరునుధరను కురుమద్దాల్। వెంకటాచలాఖ్యుదాసు నేలినయా మహాత్ములక్ష్మీనరసింహ। స్వామినేగొలుచుచుండవలెగా॥ కెందు॥

అఠాణారాగం—రూపకం ౯

భజన సేయుడీ, హరి। భజన సేయుడీ॥

భజనతోడసమమగుపని। త్రిజగములను లేదు లేదు॥భజన॥

౧. సారము దెలసి మెలగుడీవి। చారముడిగి చెలగుడీ। క్రూరులతోసహవాసము। దూరముననుదొలగుడీ। క్షీరముపంచదారయుగొను। తీరునహరిచారిత్రముసారెకుచవు। లూరశ్రీమదీరగముదమూరగొనుచు॥భజన॥

౨. పరమపావనభవ్యమూ। భక్తులకుపజీవ్యమూ। సురనరముని వరనికరాదరభరపరి సేవ్యమూ। గురుపాతకహారణముచే।

కొనుటకుసూకరము సులభము। నరకహరముయమకిం। కరని
కరతిరస్క్రరణము॥భజన॥

3. అసురప్రకృతివిడిచీదుర। హుంకృతిజెడనడిచీ। పసమాలినభే
దబుద్ధి। కసటుబోవదుడిచీ। విసదృశకురుమద్దాలి। వెంకటా
చలదాసుడుబంగరు। కుసుమములనుబూజసేయు నరసింహ
దేవునిగొలుచుచు॥భజన॥

బేగడరాగం—అట. ౧౦

యన్నిభంగులనైనా। ఇందిరేశునిగొల్వకున్న గలదేమోక్ష
మూ। ఓబాలులారా। శ్రీహరిగొల్వపన్నగలదెమోక్షమూ॥
అన్నిశాస్త్రములను అరసిచూచినభక్తి। కన్నమించినదీలేదూ
॥ఓబాలులారా॥

౧. పరమాత్ముకుభక్తు। పరతంత్రుడుకరుణా। పరుడూలక్ష్మీ
నాథుడూ। నిరుపమకళ్యాణతరగుణగణ దుగ్ధశరనిధినిగ్గుణు
డూ। అరయనిరవధికనిరుపాధిక కరుణపై బొరలవలెగాక
॥యన్ని॥

౨. సకలాంతర్యామిసర్వజీవశరీరి। సకలచేతనసులభుడూ। అ
కలంకముగమనిమతని గొలుచుటకును। ఆయాసమువలువదూ।
ప్రకటగతిగొలిచిభవతాపము।వికలముగజేయవలెగాక॥యన్ని॥

3. పిరివిపురుమద్దాలి వెంకటాచలదాస। వరునిసంతతమేలు
చూ। స్థిరతారాంతర్వేదిదివ్య దేశనివాస ఐరతినింపు నదేలు

చూ। పరగువరనరసింహ్వదేవునిని। ర్భరనిరతి గొలువవలె గాక॥యన్నిభంగులనైనా॥

కమాచిరాగం—అట ౧౧

బాలులారా। వినుడీవ్విదు। సీలులారా॥

కెలెరుంగకచెడ। నేలభక్తికంటె। మేలైనసాధన। మేలోకము నిలేదు॥బాలు॥

౧. దానవదైత్యభుజంగమగంధర్వ। మానవామరసమాజము లో। మానకనెవ్వండైన ముక్తుడగు। శ్రీనాథునిపాద। సేవజేస్తే నేవి॥బా॥

౨. చిక్కడువ్రతముల గ్రతువులతపముల। చిక్కడువృత్తిసు।శీలములకా। నిక్కముల క్ష్మి। నిలయుడుభక్తిని। జిక్కనవిధమున సిద్ధముసుండీ॥బాలు॥

౩. చాలమభూదేవ। త్వముదేవత్వముచాలదధికమైన। శాంతత్వమున్। చాలమశ్రీహరి। సంతసింపగవి। శాలమైనభక్తిజాలినభంగిని॥ బాలు॥

౪. గురువూలుమనకు। లోబడుతెర్వులెకాని। పరగవిష్ణునిదివ్యపదవీకినీ। తెరువులుచెప్పరు, తిరమైనచీకటి। పరుగులెత్తగనేల, పాముదెలియలేక॥ బాలు॥

౫. తెందుపుస్తకములూ, తిరుగనాచార్యుల। కిందువిశేషము నెఱిగించెదన్। రండేకతమునకు। రానొల్లనివారు। పొందువే

గముకర్మ। పుంజముపాలై॥ బాలు॥

౬. ఆడునమెప్పుడు। హరిరతిబాయక। పాడుదమచ్యుతుభద్రక థల్। వీడుదమాసుర। వీరులసంగతి। కూడుదమెందుము। కుం దుభక్తకోటి॥ బాలు॥

౭. విత్తముసంస్మృతిపటలముగొల్చిన। వ్రత్తముకామాది। వైరిత తిన్। ఇత్తముహరికిని। చిత్తమునిర్వా। ణోత్తమపథమును। జో త్తముశుభమగు॥ బాలు॥

౮. విరివిపురుమద్దాలి। వెంకటాచలదాస। వరదుడైనహరిని। ప రమభక్తి। పరతగొల్చినవారి, కరమరలేదిహ। పరసౌఖ్యమిల పెంపు। మెరసిచేకురుచుండు॥ బాలులారా॥

ధన్యాసిరాగం—ఆట ౧౨.

వినవేపాండురాజనందనా। మేలు। గనవేనందితనందనా॥
మనమునను ఘనముగనుహర్షము। బెనగొనగనయవినయముల తో॥ విన॥

౧. మోహముమీర ప్రహ్లాదుడిట్లుదెల్పు। వేదాంతతాత్పర్యవిజ్ఞా నులై। ఆదనుజార్భకుల్ హరిభక్తిచేమించి। ఆదరము మేదుర ముగనతనిశ్రీదనరుపాదములుగొలిచిరి॥ విన॥

౨. అంతటగురుపుత్రులాబాలకులయే। కాంతభావముజూచి, క డుభీతులై। అంతరంగముచాల। సంతపింపగనను। రాంతకుని యంతికముజేరిరు। రంతమగుచింతచేబలికిరి॥ విన॥

౩. దనుజేశవినుకురుమద్దాల్। వెంకటాచల। దాసాభినుతుని

పాదద్వయమూ। మనమున నెప్పుడు। మరువక తలచుచు। వినడు వామాటనీతనయుం। డని మరియునిటులనుచుబలికిరి॥ విన॥

శంకరాభరణం—అట ౧౩.

మంగళంనరహరిస్వామికిసదాజయ। మంగళంవిహంగగామి కే॥
సంగతాంతర్వేదినగరా। భంగకరవాసభూమికి। జంగమస్థిర
సంగతాఖిల। జగదంతర్యామికి॥ మంగళం॥

౧. కలశజలధిశాయికీమంగళశైల। కనకశృంగస్థాయికీ। అలఘు
వివిధవిచిత్రవిలసదజాండకోటి విధాయికీ। జలజభవముఖసకల
సురమునిసంతతాభీష్టదాయికీ॥ మంగళం॥

౨. అసురసంఘవిదారికీనిర్మలయోగి। విసరచిత్తవిహారికీ। బిసకు
సుమనిలయాసతీమణి। పీవరస్తనచారికీ। అసమరుచిరుచిరా
ర్కసన్నిభహాటకాంబరధారికీ॥ మంగళం॥

౩. పంకజాలవిశాలశీలునకూ। కురుమద్దా। ల్వేంకటాచలదాస
పాలునకూ। అంకరహితసమంచితార్ధశ। శాంకసుందరఫాలు
నకూ। సంకలితపరభక్తినారదసరసగానవిలాసునకూ॥మంగ॥

౪. ప్రకరణం.

యమునాకళ్యాణిరాగం—ఆది ౧.

దనూజవంశశిఖామణీ। విన వేవీరగ్రామణీ॥
మనమునపరాకు। గనకుముశాత్రవ। మదాంధకారనభోమణీ॥

దనూజ॥

౧. రక్షో బాలురనీకొ మరుదుచే। రంగజీరిలోలోననునా। శిష్టా మార్గముకెల్లలనియా। క్షేపింమచువారిలదానా। మోక్షాయ త్తుల। జేసెమనకునిదె। మోసమువాటిల్లెను। గావుననీ। దత్త త్వంబున। జకర జేయవలె। ధైర్యమరంధర। తడవువలదికను ॥దనూజ॥

౨. ఉల్లసితవిష్ణు। కథనములీగురు। డొకమాటైననుగానీ। ఉల్ల ముచల్లగ। నోమువగనుడువం। దురుతము గమో। దిబూనీ ప్రల్లమడితడనిపలుమరుబాలకు। లెల్లనాపలుకుకల్లజేసెనన్। ను ల్లంఘించుచు। నెల్లపుడుద్ధతి। నొల్లడుచదువగ। నొకరుడైన ను॥ దనూజ॥

3. చొకర్మైనయీ। రకర్సుకులమున। నికర్ముబెకుర్రు గలిగీరిగా। నొకర్రైనహరినికర్రిణిసిపె। న్మకుర్వజేయుచూ గొలువరుగా।ఎకర్డిసూతునసురేశ్వరకంటిపి। మికర్టమగువె ర్రిం। బడియాక్రియ। తకర్కనురువాన్దాల్ వెంకటాచల। దా సునిజెలిమిని। దలగకమెలగును॥ దనూజవంశ॥

మాంజీరాగం — రూపకం ౨.

నరవరరిపువరమస్త। న్యస్తనామచరణా॥
వెరగుపడకవినవెధరా। మరవిపదపహారణా॥ నరవర॥

౧. ఆసురేంద్రమండపుమపురో। ధములీగతిబలుకన్। పసమరివూా

ననెఱుఁగఁడు। ననస్పృశముగునలుకన్। మనకపుపాముననుంబు
గ। బుసకొట్టుచు। (బుస)నపెసరుచు। ఉసురుగొనెద। మసలకనని।
వెసరప్పంచెయుతునిఁక॥ నరవర॥

౨. ఆ వడిబిలుపింపగ। నీ। కైవడిదనకడకున్। వడిమీరగవిన
యంబునవచ్చినయాకొడుకున్।చిడిముడిపడుచును।నడిదముబె
డిదంబుగనడరింపుచు।పిడుగులవడువున। బెడగగునుడువులు।
నుడువగదొడరెను॥ నరవర॥

3. అరయగనునుమద్దాల్ వెంకటాచలహరిదాసున్। ధరనొ
ప్పగనేలెడియం। తర్వేదినివాసున్।నరకంఠీరవుగొలుచుచు।
వెరపులేకతెగిగెదుసీశిరముద్రుంతు। చూడుమయని। ఖరతరము
గమరియుఖలికె॥ నరవర

పంతువరాళిరాగం—అట 3.

యేమిరావోరిస్వామిద్రోహినీకెవడుగఅపినాడురా॥
యీదుర్బుద్ధి। యెవడుగఅపినాడురా॥
పామరుడనుపన్ను। బంటువలెనుజేరి। వేమారునాముందు। వింత
లుజేసెదవేమిరా॥

౧. పినతండ్రినిజం। పినవాడసురజాతమునకుద్వేషియనుచు।
కనయుకానగలేక। కారుమాటలనోటకాయ(వెయ్యక(పేలు
చు। దనుజాతవంశచం। దనవనంబులోన। మొనసిపుట్టితివా
రా। ముండ్లచెట్టువలెను॥ యేమి॥

౨. లోకములన్నియు నేకమై నాకై। కాకుచేసితినోరి పూ।
నాకాధిపతులువిత్తాము జెందినారు। ఢాకకోర్వకనకపూ।
యేకడలనుదిసటలేవచ్చినాము। వాకిటబడియుండి నాకుజే
సెద॥ యేమిరా॥

౩. యేకడనైన నాకెదిరించెవారు। డొక్కడైనా లేడురా।
నికటమెవ్వడు నాకు నిష్టముజేసితా। చక్కబడి చూడగా।
తకా-కసురు బద్దాల్ వేంకటాచలదాసు।నివహారినిదలంచె
దవెపుడును॥ యేమిరా॥

నవరోజురాగం—అట ౪.

యేలరాకుమారా। పూర్వక్కచెడ। నేలరాకుమారా॥
కాలపాశవశగతుడవైతివిగా। బోలురానా మ్రోలనీకేమేలు
దెలియక ప్రేలెదవయో॥ యేల॥

౧. మెండుదీప్తిబాసి। భయమొందిభా। నుండునన్నుడాసి।
మండువేసవిలోనమధ్యాహ్నముననైన। యండగాయకసుతి
డునాదగుచండకోపోద్దండగతని॥ యేల॥

౨. నామప్రతాపముచే। చంద్రుడుమదినూదినతాపముచే। పా
డుకొనుచుకృష్ణపక్షరాత్రులనైన। ఆదమరువకకాయువెన్నెల
ఘోరనీవెరుగవటరా యిది॥ యేల॥

౩. ఘోరమృత్యువుబట్టి। ధరపైబెట్టి। కోరలూడగొట్టి। కా
రుచిచ్చైనానుకాలబెట్టిరాతు। క్రూరయమకింకరులనేలుకో

లకును దెచ్చె దనుగద రా॥ యేల॥

౪. కేళీవనములోనా। నేవిహరింప। కాళిదనాలోన।పూలురా లున నెడిబుద్ధిజాలినొంది। గాలియును నాప్రేమోలమీరగ। జాల, కనువడికూలివీచును। యేల॥

౫. ఇంతమర్మదమేమిరా। నామహితము। కొంత్తైనవిన వేమి రా। వింతకురుమద్దాలి వెంకటాచలదాసు। చెంతజేరకుము జేరిననసురాంతకునిదలచుమను నాతడు॥ యేల॥

నాటకురంజిరాగం—అట ౫.

భయమిదేల లేమరా బాలక నికు। భయమిదేల లేదురా॥
అయిమోయంతటి నారలయిన్నగాని నాకుప్రియము జేయుచు
నాము గయచేతబ్రతుకగ॥ భయ॥

౧. మొక్కజెడెను శేంద్రముమా। చుక్కలతోడ నృక్కసుడిసె చెంద్రముహూ తక్కనవారల। లెక్కయేటికినన్। ధిక్కరించెదవి క్కరణి నేదక్క నీకికడిక్క వడురా॥ భయ॥

౨. తులవతనమిదేటికి విష్ణుడటంచుపలువరింతువుమాటికీ। వ లదన్న గానినా। పలుకులకింతయువా। తలకవౌనాకన్న వేరొ కబలమికెవ్వడొగలడొదేల్పరా॥ భయ॥

౩. ఆలకురుమద్దాలీ వెంకటాచలదాసవరు నేలీ। వెలయుగాని మనకు కులవిరోధిన్నైనా। జలజనాభునిదలచవలదుర। దలచ

వలదుర।దలచవలదుర॥ భయమిదేల॥

అఠాణారాగం—అట ౭.

దిక్కెవ్వరిరానీకుమర్త్యతీ। నేదక్కవేరె। దిక్కెవ్వరిరామర్త్యతీ॥

అక్కటక్కటగరుడకిన్నర। యక్షవిద్యాధరప్రభృతులూ। ప

క్కవెదకుచవెరచుచుందురు। పలువనీవేలరా వెరువవు॥

దిక్కెవ్వరి॥

౧. ఆక్కజముగనస్మ। దాదేశమునగాని। మిక్కిలిరవిమింట। మె

రయగవెరచును। ఒక్కతీరునవెప్పుడునునా। కొనరననుకూ

లుడైకాని। విక్కవిరయుచుగాలిదా। విద్వేషపరుడైపీవవెర

చును॥ దిక్కెవ్వరి॥

౨. మచ్చటులప్రతాప మందీకృతార్చియై। విచ్చలవిడినగ్ని। వె

లుగగవెరచును అచ్చముగనతితీక్ష్ణుడగునా। యాజ్ఞనుల్లం

ఘించిశమనుడు చెచ్చెరనుప్రాణిసంఘముపై। చేరిచంపగ

వెరచుచుండును॥ దిక్కెవ్వరి॥

3. ఇంద్రముడౌదలనా। యెదుర నెత్త వెరచు। ఇతరులజెప్పగనేల

వినుముని। స్త్రీంద్రగుణగణశాలికరుమ। ద్దాలి కులవెంకటాచ

లదా। సుందృఢంబుగనేలుహరిగన। సుభగమతినతడునినుబ్రో

చునె॥ దిక్కెవ్వరిరా॥

రేగుప్తిరాగం—ఆది ౭.

బలమెవ్వడురనీకు। బాలిశచరితా। చలపట్టినాతోవాదుసలి

పెదవీరీతి॥

బలవంతుడనేలోకంబులపై। బలములతోజనకనొంటిజని। ఘ
నబలులనందరజయించితి నెవ్వని। బలముజూచుకొని।పలికెదవె
దిర్చి॥ బల॥

౧. శుంతాగ్రేసర। వినరాయలవై। కుంతుడువీర। వ్రతభూరిస
ము। తక్కంతాబంధురుడనుచునుసొత్తిలి। గాఢంబుగబలికెదు
నేనమురుల। కంఠనాళములు కడువడిద్రుంపుచు। ఖండింపగదం
డింపగ బలిమిని। కుంతీభూతుడుగాక వేగమద్ఘోరాహవభూమి
కిరావలువదె॥ బలమె॥

౨. ప్రజ్ఞావంతులు లోకపాలురునాకు। పరమద్వేషులయ్యెభ
యముతోమదీ। యాజ్ఞాభంగముజేయసోడుచురుసో।పాపాం
గదృష్టినీవి। లోకింపగవివే। కజ్ఞానచ్యుతముగుచుసకలలో।కం
బులుగంపింపగ నీవీక్రియనాజ్ఞా భంగమునెట్లుజేసితివి। సా
హంకారతతోడమర్మతీ॥ బలమె॥

3. ధారుణిపురుషద్దాల్వేంకటాచల। దాసవరదుగొలిచీ। దై
త్యకులా। చారధర్మములనునీరు జేసితివి క్రూరుకుల।ద్రోహి।కుటి
లునీచునిన్ను కారణమెంచక। దారుణగతితో। మారణమొనరి
చి। మత్కులమెల్లనుచారణాదిఖేచరులుబొగడగన। వారణకీ
ర్తివి। వర్ధనమొనరుతు॥ బలమె॥

సౌరాష్ట్రరాగం—అట తా.

రిపుజాలతూలవాతూలా। వినవె। నిపుణజనాభివందితధర్మ శీలా॥

౧. దానవేశునిపలుకెల్లా। దైత్య। సూనుడువినిమదినసూయ సంఘల్లా। జ్ఞానిభక్తులతోడబద్ధాం। జలియగుచు। నిలచిమెలు పువతో॥ రిపుజాల॥

౨. భయభక్తులొకకూటబెరయా। మిగుల। నయవినయముల త్యా। న్నతములై మెరయా। శ్రియఃపతిభక్తిప్రభావము స్థిరత రంబుగదెలుపదలచెను॥ రిపుజాల॥

౩. చెల్వొందనవితతద్విరమనీ। కురుమద్దాల్వెంకటాచలదాస వరమనీ। మేల్వెలయ హృదయముననిడికొని। మృదుతరముగ జనకునకిటులనె॥ రిపుజాల॥

ముఖారిరాగం—అట తా

అయ్యావినవయ్యా। నామనావి। ఆయ్యావినవయ్యా॥మా॥ యయ్యానీమోల మేలాడరయ్యాజను॥లయ్యా॥ అయ్యయో మీవంటిధీరులునెయ్యమున హితులాడువచనము। లియ్యకొం మరెకానిముంమగ కయ్యమునకే కాలుజాతుర॥టయ్యా॥

౧. కాలరూపములను గైకొనియీశ్వరు। డీలోకములనెల్లనెల మిపుట్టించుచు పాలించుచునుతుది। తూలించుచునునిట్లు।లీలా వినోదియై కేలిసల్పుచు బ్రహ్మమూలముగను। ద్వేలగతిని పి

ష్ఫలికాంతముగానకలజీ। వాలియంతంతరాత్మండైయలఘుగు
ణకలితుడైయుండును॥అయ్యా॥

౨. సారెకుచిత్తముసమత నొందించియుం। పారగజూచిన। నం
తయుపొడగట్టి। దారితప్పిదిరుగు తనదుచిత్తముకంటె। వైరు
లెవ్వరుగలరు వైరిచిత్తమెగాక। వారకనునట్టిచిత్తము। నీవశ
ము జేసికొనగదవయ్యా క్రూరదారుణమదయుతా సురకు
టిలగతివిడువగదవయ్యా॥అయ్యా॥

౩. లోకములనుగడియ। లోగెల్చియింద్రియా। నీకముగెలువగ
నేరవునీలోన। పైకొనినిన్నుని। బంధించునార్వురు। భీకరరి
పులప్రభిన్నులజేయుము।ప్రక్రియనుచూచిననువావల।నీకుశత్రుడు
లేడొకడునుత్రు। శీకరించకనేకమతితో। నేర్పొనరదెలియగద
వయ్యా॥అయ్యా॥

౪. పాలింపవెనీదు భవ్యశేముషిను మ్మాలింపవేకర్మ। మూల
బంధములను చాలింపవేదుష్టసంసారమునువేగ। గీలింపవేమది
నికేశవభక్తి తాలిమినిసర్వ భూతములకు। మేలుగోరుచునె
ప్పుడునువన మాలిభక్తజనాలిసంగతి। కేలిలోదేలగదవయ్యా
॥అయ్యా॥

౫. శమదమాదిగుణ సంపన్నుడగుచూ సమదృష్టిచేసర్వ। జ
గమునీక్షించుచు అమరినభూతద యాళుత్వమునమించి। య
ఖిలజగంబుశ్రీ హరిమయముగనెంచి। విమలకురువగ్గాలికుల

భవ। వెంకటాచలవాసుదైవడి। కమలదళనేత్రుని భజించు
చు। గౌరవముచేకొనగడయ్యా॥ అయ్యావినవయ్యా॥

పున్నాగరాగం—ఆది. ౧౦

నమ్మవేనామాటా। వోదానవేంద్రా। నమ్మవే॥
నమ్మవేబాహులెయ। గన్నతిరనిలవిముక్తాటికి।సత్యమ్ముపలికెదను
॥ నమ్మవే॥

౧. పవగజాననశ్రీవిభుడేపర। దైవమనుచునేతలగకనిలచెద॥
కావకనాతలఖండింపుమనె। చావకుంటినా।సత్యమిహమయ
వి ॥నమ్మవే॥

౨. జ్యేష్ఠాదేవిని।నిష్ఠతోగొలిచి। శ్రేష్ఠైశ్వర్యము। జెందగోరు
క్రియ। కాష్ఠలోష్ఠసంకాశులగొలిచిగ రిష్ఠఫలముగోరినసిద్ధిం
చునె॥ నమ్మవే॥

౩. గర్భమర్భగుల। గదియకశుభసం। దర్భితకుచుదుద్ధారిన
తుదలా। విర్భూతుండగువెంకటాచలా। గర్భదాసుసంగతి
సుఖమొందవె॥ నమ్మవే॥

ముఖారిరాగం—విన్యస్త అట. ౧౧

మాటావినవయ్యావి। శౌటాధినాథానా। మాటా॥
వాటాముగదెల్పెదనుతేటాపడగాపరి। పాటవినకచెడ। వేటి
కిఅయ్యా॥ నామాటా॥

౧. దికెదవ్వడంటివి। దిక్కూలన్నియువే। దిక్కూలనగల్గువేడి।

కున్నలేకుంటు। దిక్కుగలవారికిని దిక్కు లేనివారికిని। దిక్కె
వ్వడో వాడేదిక్కు నాకయ్యావా॥ మాటా॥

౨. బలమెవ్వరు రఘువీరా। బాలకనీకనుచు। పలుమారడుగనేల।
బ్రహ్మరుద్రాదులకు। బలవంతునకునుదు। ర్బలులయినవారికిని।
బలమెవ్వడో వాడే। బలమునాకునునా॥ మాటా॥

౩. పంకజలోచనుడు। పరగకురువద్దాలి, వెంకటాచలదాప।
వినుతపాదాంబుజుడు, సంకోచమేలానీ। సర్వజగములకునం
కింపనీకునాకతడేరక్షకుడునా॥ మాటా॥

బేగడరాగం—ఆది. ౧౨

జనవరేణ్యబుధ। జనాగ్రగణ్యానవేఘనపుణ్యా॥
తనయునిపలుకులకు। గనలుచునా। దనుజభుడు ఘనమునదల।
పోశేమ॥ జనవ॥

౧. తప్పును నొప్పును। తానెరుగడొకులు। జెప్పిననాటము చెవి
నీరెంమను। తప్పుగుణంబులు। సప్పది రెండును। చొప్పడగల
వను। చొప్పిచెకదయని॥ జనవరేణ్య॥

౨. ఎట్టిభాగినైరనుగా। బట్టినపట్టువదలడౌర। వైరిగుదిరెను.
వట్టిహాటగాను తలకురోకలి। జట్టుడనెడుచట్టనయ్యేనమచు
ను॥ జనవ॥

౩. యీలీలనుజాలినొందితాలిమి। దూలగకురువద్దాలి కులజ
ధీ। శాలివెంకటాచలదాసవరము। డేలుబాలుగని। యిటులనె
వర్ణమన॥ జనవరేణ్యా॥

అఠాణా రాగం—ఆది. ౧౩

ఓరీ! యిదే కామరహంకారీ, వగుమను నాతోనీదారీ। యెమ
రాజేమనియుగడిమిం॥ ఓరీ॥

సారసనయన స్వార్థకామయియు। మూరమెడపడగద్రోసి। యేశికిం।
జేరగరానియసారపు ముక్తింగోరి పరుసిడుచునూరెదవిదే
లా॥ ఓరీ॥

౧. సొంపయిన సంపదలుమానీ। వాశింపగనసహ్యమగుకిన్నుని।
నింపుగభజింపగోరెదవుశలంపా। చంపినాసకే చచ్చేదనను
చుంకింపింపపము। కతికోస్తునను। గుంపించెదవకటా।
చావునను। తెంపరయగుజము। తెరగునవిదేలా॥ ఓరీ॥

౨. నాలోడబ్రతిభాసలాడెమజగన్నాథుండు నాకంటేనధిక
విఖ్యాతుడగువాడు వేరెలేడీభూగ। ప్రాతమున కుమాద్రాభ
తంజంపినవాతరినే వెంకతినారాయణు। దేతద్విశ్వముల్లో తే
డివా। డెంమండు తెలియనేరవిదేల॥ ఓరీ॥

౩. నిక్కముగ। వెక్కడనుగలడే। చక్కటినిమెలగు నెట్టిజాడ
లనెక్కడిదివమ్మనిన్ను। పిన్ననింపృకా-। చక్కడతువట్టిపె
క్కులుబ్రేలెద।విక్కరిణి నాని।భృత్యునిపగిదిని। చక్కకపురుమ
ద్దాలి వెంకటాచలదాసవరదు। డడ్డమగునటర॥ ఓరీ॥

శంకరాభరణం—అట. ౧౪

ఖేమాగ్రజవైరి, ఖేమబుధాంబుధి। సోమయవధరింపవే॥
కామాదిదోషావిరా మానిర్మలధర్మ। ధామధరామర కామిత

ల్పకభూజ॥ ఖేమా॥

౧. అని సురవైరిబల్కిన హరికింకరుడనయము। శంకింపకా।
ఘనహర్ష బాష్పసంకలితుడై పులకితతనుడై, యాగ్రహింపకా
మనమునహరినిదలంచి। భక్తి వినతుడై నమస్కరించి। ఒకరి
నబాలవృత్తి విసర్జనము సలుపుచును జనకునకిట్లు పల్కె ధీరుడై
॥ఖేమా॥

౨. కలడంబోనిధి గలడాకాశమునందు। గలడు గాలిధరాదుల
న్। గలడగ్నిదిశలబగళ్లానునిశలను। ఖద్యోత చంద్రాదుల న్।
కలడు త్రిమూర్తి శక్తులను। ఓంకారత్రిలింగవ్యక్తులను కలడీశు
డంతట। గలడు తండ్రి నేడు। వెలయనీ నాయెడ వెదుక నేలనని
॥ఖేమా॥

3. ఇందుగలడికనందు లేడనుచు। సందేహమువలదు। స్పంద
నమొందక। సర్వోపగతుడాని। శాస్త్రఘోషముగలదు। ఎం
దెందు వెదకిచూచినను హరి।యందందేకలడు నిజమనుచు
ను। పొందుమీరగనట్లానందించిపల్కెన। నందనుగనికనలొందు
చునిట్లనే॥ ఖేమా॥

౪. డింభకనీవిపు। డంభోజ నేత్రుడు శుంభద్గతివిజృంభించి।
సంభావితగతి సర్వస్థలములందు। సముడైయుండునంచుమిం
చి। గంభీరఫణితి బల్కెదవా వి।స్రంభముతోడ గుల్కెదవా।
సంభావ్యుడవైనీ। చక్రినిగిక్రినీ స్తంభమందున జూపజాలుదు
వేయంచు। ఖీమాగ్ర॥

౫. స్తంభమందునజూపు చాలకుండితి వేని చక్కగా శిక్షలప్ర
చ్చి కుంభినీతలప్రచ్చి కుంభినీతలముపై గూల్పకదుష్టారం
భముతోహరివచ్చి సంభాషించు నేనిన్నుబ్రోచి యనిన డిం
భకుడా తండ్రిజూచి దంభరహిత కిరుమాద్రా వేంకటాచ
లదాసవరమతలచి తగనిట్లులనిపల్కె ॥ క్షేమాగ్ర॥

దర్బారురాగం—ఆది. ౧౫

పాండునృపతనయా। వినవే। బంధురతరవినయా॥
చండరిపుమదోద్దండతిమిరమా। ర్తాండపృథుయశో। మండల
మండన॥ పాండు॥

౧. అంభోజాసను। డాదిగద్యుణపు। ర్యంతమువిశ్వాత్మకుడై వి
ష్ణుడు। సంభావంబుననుండెడువాడీ స్తంభములో నేలయుం
డకుండును। స్తంభములోపల। నుండుటకేమియు। సందేహ
ములేదు నిశ్చయముని। ర్దంభత్వంబున నేడగపడుబ్రత్యక్ష
ముగాననగదైత్యప్రభుడను॥ పాండు॥

౨. గ్రద్దనలేచిగద్దియడిగిపడి। కరాళించిహుంకరించి ఖడ్గము।
తద్దయునొరబెరికి కేలదాలిచి। తనయునిభాగవతశిఖామణిగ
ని। గద్దరించినాతోనిటుపంతము। వద్దరయందును లేదు లేద
నగ। నద్దనుజునితోహరిగలడుకలం। డంతటననియస్తుకార్భకు
డనగను॥ పాండునృ॥

౩. నరవరయత్నినావ్యనూక। స్థిర చిరజీవోత్తరగర్భంబుల తిరముగనానా। వేగెంతరముల ఎగసుకున్నద్దాల్ వంశశివక రావరణవెంకటా వంబానవిముక। చరణసరసిజాడు। పరమాత్మునుశ్రీ। హరికరము। ముగనరసింహా ప్రతిధరించివిలచెను తప్పకనంతట॥ పాండున్ను॥

మారువరాం—ఆది ౧౬

మంగళం। జాయా మాంగళం॥

జాయామంగళాము। భంగూరపి। హంగీశశ, తాంగూనకూ ॥మంగళం॥

౧. పంకజాలాయలంకృత। భాసూరవామాంకునాకు। నిష్కళంకవదనసుషమావిజిత। పంకజశశాంకునాక॥ మంగళం॥

౨. తనుతరప్రతాపవహ్ని దగ్ధరతీశకర్తునాకు। అనుపమాను రాగవత్ప్రి। హ్లాదరమ్యాదర్తునాకు। మంగళం॥

౩. విమలశోభాశోభితాంత। ర్వ్యే। దిజీవాజీవనునకు। అమలకు రుమద్దాలివేంకటాచలదాసావనునకు॥ మంగళం॥

---

౬ ప్రకరణము.

నాటరాగం—ఆది. ౧

కుంభినీరమణా। నిజజనపరిరక్షా। రంభసంభ్రమణా॥

జంఘారివైరి।సంభృతకోపక।జృంభితమైసం। రంభించిమోకి।

డింభకయిట్టుజూపరయనుచు సభా। స్తంభము వడినఅ చేతంజ రచెను॥కుంభినీ॥

౧. సాటగనరాని। నిష్ఠురనఖజవమున। వాలముగబూని। నిట్టురము ప్రవేశని। గ్రేటుతోడ విస్ఫాటితవగుచును। ఏకనాకసముహాలా। పెళపెళరవములతో। బీటికలెత్తుచు। భీషణగతిదిగ్భిత్తికలాకర్కటప్రపీలాశత। కోటిపోటుగను కాలదికుర్కలకుభృత్కూర్కటములుపిరిగి। కూలదికర్కరటి। కోటిచేటుపడగాటవుకంబము పాటవంబు చెడి పటపట బగిలెను॥కుంభినీ॥

౨. చిరచిరధరదిరుగా శిరసెగయుచు భగభగ। వెలినంటలు దొరుగా। చిటచిట పెటపెటమని। కణకణవిస్ఫులింగములు పొగలతో గలసియెల్లెడల జెదరా। అగ్గలముగ చూడ్కులుమి। రుమిట్లుగొలుప। తరుచుగ తళతళ మెఱయుచు మెఱుగులుగ దురాశగు। వఱియత్రైనకంబమున నుండిహరి। కరాళతరభీకర రోములుని। ర్బరంబులగుచు నుప్పరింపనరకేసరీంద్రరూపము ధరించి వెడలెను॥కుంభినీ॥

3. గండములరీ బా పెనుగుంభములు మొండగు। గండు చెనమిటూమహ్యందినగతమా। బ్రహ్మాండమండలోద్దండచండరుచినిండు నయనగోళములూ। ప్రళయసమయచటులా ఖండలోగ్రజాగ్రత్పటుతరకో।దండ కుటిలములుబొమలూ శితచండవిస్ఫురిత శంఖనిభోర్ధ్వస్తబ్ధ కర్ణములు జంఝూనిలముల నిండగుహాలన గనిశ్వాసగతుల మెండుగనాసా కాండరంధ్రములు॥కుంభినీ॥

౪. మీరిపలుమారు, దంష్ట్రములునిశాతశతారములగేరూను
ర్వారకఠోరక్రూర భంగినంగారపూరములుగురియుచుచూ
డ్కులు గ్రాలాపిమ్యమ్యతి విచలద్దారుణజిహ్వాయుదగ్రదహ
నకీలాసువిసాంపువదేలావిస్ఫారతరసటాచ్ఛటులశశికిరణగౌ
రములగుచుపలింపద్రిపిళ్లియుతా। చారుకంధరము మేరుగిరిత
టో దారవక్షము౯ ఘోరనాభిదగ॥సుంభిని॥

౫. బహుదండములూ, భుజగభోగనిభ పరిణాహప్రచండములూ
అవలగ్నంబతిముగ్ధ్రాతనుతరము కాంచనశాటీ। ఘటతో
టీతటమొనరా। నిజభక్తాగ్రనరద్రోహవధింపగ దొడయితొడ
లుజయ। కాహళజంఘుబుదనరా నిజ। సాహితీసుభగ చరణము
లు జగన్మోహన విగ్రహమును వెలయమహోత్సాహత కు
రుమద్దారి వెంకటాచలదాసుడు జయజయయన వెలసెను
॥సుంభినీరమణా॥

సౌరాష్ట్ర రాగం—అటతాళం ౨.

భూపాలకోటీరభూరిమణిప్రభా। దీపితాంఘ్రిపీఠా సమరా
పతితారిచ। మూపాగ్నిజలధార రూపాపటువిపాతా॥వినవే॥
ఆపరేశుపిట్టులావిర్భవించిమరాపమైనభీకరాకృతితోగడు। నే
పుమీరవెలుంగగనుగొని యాపలాశకులేశుడెదలో॥భూపాల

౧. వలనొప్పునరమూర్తిగాదూ। కేవలహరిమూర్తియుగాదూ।
అలమానవాకార। మద్భుతముగను జ్వలితమైనట్టి కేసరియా

శారముకలసియున్నది। విష్ణుమాయావిలసితమిది యథార్థమ
మచును॥భూపాల॥

౨. తెంపుగాన బాలుడు బొంగి। ధైర్యసంపాదవాడిన భంగికం
బమొందకపర్వ। గర్వాయిముఖపిలోన నింపుమీరగప్రపతి। స్తిం
భదలచి శిక్షింపవచ్చెను నన్నిటులనర। సింహరూపముదాల్చి
యనుచును॥భూపాల॥

౩. హరిచేనురణమంచుపలుకు। అయిన వెరుతకతిరిముగనిల
రూ। సారదిమిరవామంపాపుగాను తెంపుగానం దరుజాడజతి
యింతు। హరియింతుశత్రూపు। వెరగుదోపగననుచువార్చుచు
మరికేనరకేసరికి వెమరుగ॥భూపాల॥

౪. మెత్తాగలడని చిత్తమువాగద। నెత్తుకొనుచు దత్తరమువా
మత్తగజముసింహ। మల్లంబుపైబోవు। నత్తెరంగుదోపవారం
బితర। పత్తముదు నరసింహుపైను। దృత్తుడైపర తెంచెగడు
వడి॥భూపాల॥

౫. అలనరసింహుతేజముకా। దావానలముజేరిన శలభవహా
వెలవెలబోయెసాత్త్వికతేజుడైనాశ్రి, నిలయముంగలరాము। సు
లప్రాథినిలచునే। నెలయుకురుమగ్గాలి కులభవ వెంకటాచలం
దాసుకులరగ॥భూపాల॥

కానడరాగం—త్రిశ్రజాతితాళం ౩.

ఖండనభీమా భాగ్యాభిరామా। చండాంశుధామవినవే। జ
యసార్వభౌమ॥ఖండాన॥
పాండవవంశ మండనాక్ష్యయపుడా। ఖండలాదిగంధమిక్కిలి

హరిపై। చండకాలదండసన్నిభగదా। దండముద్దండగతివై
చెను॥ భండన॥

౧. గట్టిగ గిట్టి। గదబోదట్టి అట్టె శ్రీనృసింహు। డాదితిపట్టి ధ
ట్టించి యొడిసిపట్టి ననసురయు దిట్టదప్పకను బిట్టుబిట్టుహవలీ। బి
ట్టుమగంటిమి। పట్టగల్పుకొని మిట్టిపడకట్టలుక చేర్చెను॥ భండ॥

౨. ఈలీలవేర్చి। చాలపెల్లార్చి। డాలువాలూనిరు గేలనమార్చి
పాటవంబుగతి। బోలినభంబున కేరిసలుపగను। కినిసి ఖగేం
ద్రుడు। కాలాహినొత్తి యుగతినతనిలలము దూలవ్రాఖిలగతిబ
ట్టెను॥ భండన॥

౩. ఉక్కూనముట్టి చిక్కగబట్టి। సృక్కకతొడలపై సూటిగ
బెట్టి పుక్కిటనగనొప్పుచున్నయా। రక్కసు వెడదయు। రః
క్కవాలమును। గ్రుక్కనకరనఖరనఖరశిఖరములచే చక్క
దవి। వ్రక్కలుగచీల్చెను॥ భండన॥

౪. వాకిలగలంచి। నరమూలు దెంచి। త్ర్యాభరముగ రక్తమువరి
షించి। భీభత్సాకృతి। ప్రేగులు దెమల్చి ఆభీలంబుగ నడరి
మాలికలుగా ఘోరరౌద్రగతి ధరించుచును। హాభీకరాహుడై
చరించెను॥ భండన॥

౫. చలమూనహెచ్చి। పలలామువ్రచ్చి। తిలలంతలుఖండము
లుగా గ్రొచ్చి। పలుదెరంగులను బరిజల్లుచుభూ తలమున కురు
పద్దాలి వెంకటాచలదాసుడుని। శ్చలమతి మేల్ మేల్ భళీ
యని హళాహళి నుతింపగ॥ భండనభీమా॥

సారంగరాగం—ఆది. ౪

కోరి। వినవయ్యయజాత। వైరీ అను రాగభరంజనసేసి॥
ఈరీ ఘోరయామినీచర్య పీఠవరు గిట్టి పట్టి యట్టహా। పారవ
భైరవ। దానుణానవక। తోరా రాను రైచరి చెను॥ కోరి॥

౧. మానవుడ మానవుడునవగా। కాని। క్రూరముగానరనృగా
నా కారంబును బూని లోను వెలిగాని ద్వారంబున। భూనభము
లనరానీయూరువు॥ ప్రాణవిహీనము। లయినవి కాని స్మైత
ములైననఖములచే। కోరి॥

౨. యేయడను రేయి బగలని మది। యేయా రాముగ। దాయనెతి
పాయాన్నపమయము। డాయా। మాయలన। జేయుడగుస
దై। తేయకులవా యకునినిటులన। పాయోపాయిక లా
యోగమున। భోయనులఘాయనవధించెను॥ కోరి॥

౩. ఆతరిందై తేయులేకిభూతానుతులై। జాతకోపాతిశయులై
విర్భూతి। స్ఫీతప్రభూడవాతజవమున। చేతులని రౌతమగు హేతు
లు। ఆతతరిథిని। భూతములు గనుని। ఘూర్ణతసం పాతగతిదా
కిరి॥ కోరి॥

౪. ఈకరణి దాకిననిశాటుల। మూకా జూచిను। హాకోపభీక
రాకృతియైవీరా। శ్రీకోదియనేకభంగు తద। నీకముజకాకుపక
తతముచు। వాకుల నేకులు। కేకలు గానదులోకా। లోకుడై
వధించెను। కోరి॥

౫. కీలాలజాలములు। మేనుగ్రాలా। విపులా। ఖీలాంత్రమాలిక
లుగళమున వ్రేలా। కాలాగ్నిలీల దేలుచును। నుత్రాలమును పవస్త
విగూర్చుండగ। కాలగ పరుమాద్దాలి వెంకటా। ఛలధామ డెల

మిన్నంటితిందెమ। కోరీ।

శంకరాభరణంగారం—అట. X

మనుజేశా, వినవయ్యసుగుణకోశా। మనుజేశా। వినుతయశః కాశ।

వృతదినావకాశ। ఘనతారదివ్యభోగసురేంద్రసంకాశ।

ఉ। దనుజగణవిదళనవిఖ్యాతిగని। మనుజసింహుడుదివ్యసింహా। తనమున సురాసురమరాళోకనీయ్యుండగుచు గూర్చుండెను। మనుజేశా।

1. యింపుమీరసురలూ। ఆకసమూన। గుంపూలైఅచ్చరలూ। గంపాలతోదెచ్చి। కన్మానిపువ్వూలు। సొంపుమీరగుమ్మ। రిం పూమ ముంపూము। పెంపగురగన్పృదాగడింటిమ। భేరికాహళ ములాదిగనిగ్ద ౦పువాద్యవిశేషములువా। యింపుచనుతగ। బా డిరాడిరి। మనుజేశా।

2. సురలసురలు యక్షులూ। సిద్ధవిద్యా। ధరులులోకాధ్యక్షు లూ। గరుడగంధర్వకిన్నరులు కింపురుషూలు। ఉరగులాదిగని య। చ్చరులందరునుజేరి। వెరపుచేదూరదూరంబుగ। నరుగు చునుకర్గరగజాలక। విర వికాంజలిపుటులగుచుని। వ్వెరగొను చునం। తంతనిలచిరి। మనుజేశా।

3. అంతదేవతలెల్లా। నరహరిసుకుడాకాంతూకైతెల్లా। భ్రాంతినొందితను। యంతరంగములను। సంతాపమునుభీతి। చింతయుగడురాగ। అంతకురునకాద్దాలి వెంకటాచలాహ్వాయ ముసగిజని। సంతమీర్ధనిజాధికారముఁ వెలయవేర్వేరనుతిపలి

పిరి। మనుజేశా।

మాంజీరాగం—అట ౬

ఆదరించివిన వే। వోధర్మరాజా। ఆదరించివిన వే।
ఆదిపురుషు, సకలా వేదాత్మనరహరి। యాదోజగద్భావమలవు
దునుతించిన। మేమరస్వామతరి వార్తల। వోదయాహృదయవి
నుపించెద। ఆదరించి।

౧. ఘనలీల వహించి। భువనములను। గల్పించిరక్షించి। హన
నాము సేయుచు। నవ్యయాత్ముడైన। వనజనాభునకనవరతాము
పద్భక్తి। వినుతులొనరించెదనముచు నవ్వనజగర్భుడు సంస్తుతిం
చెను। ఆదరించి।

౨. అమరవర్యదీని। సహస్రంబు। గాంతమువాడగాని। సమయ
జేయుటాకు। సమయమిప్పుడుగాదూ। శమమునొందనీకు। స
ద్భక్తుడు మహాత్ము। డమలమతిత్రష్టామ బ్రోవ వేయవియు మానిభు
డు గీర్తించేను। ఆదరించి।

౩. జీవ్రాల బుట్టించి। వానిలోనా। నీవుప్రవేశించి। భావాగ్న్యడ
వగుచు। బరగుచుండవుగాన। మావెతల్ దెలసియీ।మాయా
సురునిజంపి। మావిభవములుమాకొసగితివి। మంటినునిక్కొవి
యాడెవింద్రుడు। ఆదరించి।

౪. చండక్రోధముతోడా। దైతేయాదుమ। ద్గాడతతోగూడా,
దండిశ్రాద్ధములనూ। తనయునిచ్చుతిలోదు। పిండామ్ముల్ గొ
మతానె, విల్లుకుమార్చితిపిఠి। తిండివారితమకె వ్వైనపితు। దే

వతలుపినుతులొనరించిరి॥ ఆదరించి॥

౪. నీకు శాపము సోకి। పృథివి బుట్టి। వాకు వీనిదాకి। నేను జంపిజ
గమున నిలువబెట్టితివాని। వేసాక కురునార్ద్దాల్। వెంకటాచల
దాసు। కూడుకొని విష్ణు సేవకు లేకున్నాడు ముదంబున సన్నుతించి
రి॥ ఆదరించి॥

మారువరాగం—ఆది. ౧

అనుపమ। తాపితాపితారీ। అజాతవైరీ। వినవే।
వినతజనావనవిహారీ, నయ్యారమహారీ॥ అనుపమ॥

౧. వనజభవుడు భవుడు నుమది। మునులును శ్రీవిష్ణునివరి। జనులె
ల్లను కూడి వినుతులు సలిపియును నరహరి నే। కనులు మూయగ। జాలక
పుడు। కరుణావరుణాలయ యగుతనజాలయ గాంచి మిగుల్ల। విన
తులు గుమి వినుతించిరి। అను॥

౨. హరికిం బట్టంపుసతివి। హరిసేవానిపుణమతివీ। హరికతిశయ
పతివి. సదాహరిరతివిగదమ్మా। హరివరసుందరవలగ్నా। చిరా
నసీవరిగిను నుజ। హరిరోషము డిపినమ్మి। వాదరింపవమ్మాయ
పరి॥ అను॥

౩. అని వేడిన నరుణాకరవి। యరవిందవనీవాసివి। మానము నహ
ర్షంబెనయగ। మందగమన మొప్పన్, చనికురుమర్ద్దాల్ వెం
కటాచలదాసవరు మెలరగ। వినయ[illegible]కముగొని। [illegible]
భయములలరాపెను। అను॥

సైంధవిరాగం—త్రిపుట. ౧

కన్నాడిగాదూ, హరిచేమున్న। కన్నాడిగాదూ।
కన్నులకమృత। కరమైదారుణమగు। మన్నదిభూపాము। మా
హెన్నహూను నే। కన్నాడి।

౧. ప్రళయార్క బింబము, పగిదినున్నాది హోమా। బెళుకొందు
రా కేంచుబింబనిభముగాదూ। జలదనలవిలసచ్ఛాకావళి। చెలు
వుచూపెదుగానిచూడుకు లు। సలలితాక్షిక కలితమగుచు ప్ర। పా
దకాంతములుగాకున్నవి। కన్నాడి।

౨. వీరరౌద్రామృతా। వేశమొప్పెడుగాని। భూరికృపారస
స్ఫూర్తి రమ్యముగాదూ। ఘోరదంష్ట్రాంకురరోమలుగుప్పుచు
న్నపిగానియెల్లెడ। చారుదరహాసపూరము శృంగారవిస్తారిగా
కున్నది। కన్నాడి।

౩. వికృతోరునరసింహ విగ్రహంబుగాని। మకరవారిజన, మ
లభకారముగాను అకటకురుమద్దాలి వెంకటా। చలదాసునికి
గాని, ప్రకటగతిదెలసికొనవెంతటి। ప్రాజ్ఞులకునలవిగాకున్న
ది। కన్నాడిగాదూ।

ఆరభిరాగం—రూపకం. ౮

వినవయ్యవృకోదరాగ్రజాతా। విజయాభిజాతా। వినవ।
అనుపమానగుణనికరని, జాశ్రితజనపారిజాత। వనజాలయహ
రిరూపము, గనుగొనిని వ్వేంనొందెను। వినవ।

౧. అలుకొందకపలుకరింతునమచూ। మదిలోనదలంచూ పలికి
వ ప్రతిహాటవిభుడు। పలుకడొయువిసంశయుందు జలజవిలయ

హీనమానజనువలుకునుబెనగొనుచుండగ॥ వినవ॥

౨. చింతగనిటులాసతివీక్షించి, పగ్గరశంకించి। శాంతింజేసి
వెనుకనె, చెంతబోమననియెంచి। యెంతయుమదిభ్రాంతి
నొంది, చింతించుచునుండెనురక॥ వినవ॥

౩. అరీతివిరించివిచారించి, సమపాయముగాంచి। శీరమతినిశ్ర
ష్టాదముమారుమదక్కగపితవి, దారుణరోషముదుపనె। వ్యాపి
శక్యముగాదని॥ వినవ॥

౪. అదనుజార్భకునటురావించి। అదరమునమించి, పిదులిగ్రి
గౌరక్తైహరియీదురంతరోషముగొనె। అదటపరిశాంతుజేసి।
ఆదరింతవలెమమునని॥ వినవ॥

౫. అవుగాకనయూవాలమడరిగి। హరియశుగులకెంగి, వేగం
బునకురుమద్దాల్। వెంకటాచలదాసునివలె, రాగభరంబున
సాంజలియైగరిమములోనిలచెను॥ వినవయ్య॥

కమాచిరాగం—ఆది. ౧౦

పావనచరితా। పరిహృతదురితా। శ్రీవరపదపద్మసేవైకనిరతా।
సావధానముగ, భావింపవెనర। దేవమర్త్యభావభావ్యుకభరితా।
పావన॥

౧. అభక్తాగ్రణి। యటునిలచిననర। హరియునాదరించి, ప్రాణ
వమెప్పగబట్టికరముతన, పజ్జకురావించి। శోభితమైతనుచూ
తలాలనాకనహాం ప్రకటీక్షించి. ఆసీభవనమూహోభితుడా, తా

భయప్రదానచాతురకరముసురాభివంద్యుడగువి మౌళికరుణా।
వైభవముబొరలి। వరలగనుంచెను॥ పావన॥

౨. నరకేసరీంద్రకర। స్పర్శమున పరిజ్ఞానయుతుడున్। పరితోష
బాష్పపరికలితుడుని। ర్భరపులకావృతుడున్। నిరుపమవివేక
నీతపరుడనుసునుసితభక్తియుతుడున్।కరముప్రేమగ ద్గదభాష
ణుడే। కాగ్రచిత్తుడగుచును, ద్దేవునిచరణకమలములు। దరిము
గమనమున।నిరవుకొలిపి వెసదొరకొనెనుతింప॥ పావన॥

3. తలపునకురుగ్గాలి వెంకటాచలదానుని గాంచి। యిలమి
తోనతనికిష్టవరంబులనిచ్చుచునన్నించి। వెలయుచునంతర్వే
దినుహోస్థలి విడిదిగనివసించి। వెలుగుచునిగమాంత। చలాచల
గుహా విహారియగునహానరసృగేంద్రముని। లలితసుధురవా
గ్విలాసరచనా। కలితుడగుచుపలికెను తులతులము॥ పావ॥

ఖరహరప్రియరాగం—రూపకం. ౧౯

కరుణజూడవయ్యా। ఓపరమపురుష నరహరి॥ కరుణ॥
కరుణజూడవయ్యానీ, చరణము వేశరణనుచు। నెరనమ్మితిన
య్యాయహోబా। నిరవధివాత్సల్యజలధి॥ కరుణ॥

౧. గురుతరవిజ్ఞానులుహర। సరసిజగర్భాదులువిను। దరిముట్ట
నుతింపలేరు, దనుజసుతుడజడుడన్। మదహంకారుడనల్పుడ।
దుర్మనీషుడను, బాలుడ సరసగతులనుతులుసలుప, జాలుదునే
పరాపరేశ॥ కరుణ॥

తపమునువంశము తేజము। దాంతియుసౌందర్యంబును। ని
పుణత్వంబును, బలమును నిష్ఠాపౌరుషముల్। జపహోమా
ధ్యయనంబులు॥ చాలవునిను మెప్పింపగ। కపటరహితభక్తివలె
యు। గజయూధముచందంబుని॥ కరుణ॥

3. అనులములగు పం(డెండుగు। ణములవెలసియునునీపద। కను
లవిముఖుడగుపి(ప్రుని। కం(జేనుశ్వపచుడ చేల్। అహారగను
మనోవా। కాంయార్ధ(ప్రాణములునీకు। సమర్పించె నేనియత
డు। సకలలోకపావనుడగు॥ కరుణ॥

౪. కావున నేనీవిధమగు। తావకప్రభావమెరిగి। భావించినుతిం
తుభవ। ద్భావుకగుణవితతిన్। దేవనిను నుతించినవాడే వాడై
నను గానీ। పోవునుభవదాపమడచి। వేవేగ మేముక్తిగతికి॥కరు॥

౫. అలమరుమద్గాలి వెంకటాచలదాసునినేలి। చెలువునమ
తరలుమంబులు। దొలచివైచి వేగన్। లలితమగుభవత్పదప, ల్ల
వయుగళీదాస్యంబును। నెలకొనిమతరణత్రైచెలించకుండు
నటులనను॥ కరుణజూడ॥

శ్రీరాగం—ఆది. ౧౨

ఓదేవా దేవా। కరుణజూడవెమమ్ము॥ దేవా॥
శ్రీదయిత వేదనూపురవ। త్పాదకమలా। దనుజవిదళన॥
ఓదేవా॥

౧. నీగాసావరులూ। బ్రహ్మాములు మరియింద్రాములగుసురలూ।
సభలగాకృతిగని। లోదలకియెదిదెలియక, పెంపేదిబలు
...నొందరి భేదముడిపిమోదమొసగి దిగ్గననాదరింపవేద
యామాయాశయ॥ వోదేవా॥

౨. పంకరుహనయనా, ఫణిరాజభోగప। ర్యంకతలశయనా నీ
రూపనులుమ। ష్పంకామ్మటంకములుగానిభ। యంకరకలంక
ములుగావుని, రంకుశప్రియంకరములుగావుని। యింకనోజ
యాంకశాంతినొందవె॥ వోదేవా।

3. పాతకవినాశా। జగదీశపీర్యని ద్ధూభలలాశా। వృశ్చికప

న్నగముల। రీఁనతిభేగఁహుడగునీ వైతేయఁజాశాఁ గెడపితివి భూ
తలికినినీ। సల పి వచ్చిన యాతతఁ పుపసి। వైతుదంగనియె॥
వో దే వా॥

४. రోషమిః నేలా। యీరీతినిమస్సహ భీషణతమే గా। కల్యా
ణగుణస ము స్నేహయువదోషిమైనగునీ, వేషము శేషజనము
లాభవమోషక ముసు। పోషకమునను చుసం। తోషకవితభావ
ణముల వేడెద॥ వో దేనా॥

५. వోచతురచరితా, కురుస్తాద్రాల్వేంకటాచలదాసను గా। ఖ
రకరకిరణవ్యా। కోచాబ్జలోచనచరాచరం। గోచరపిమోబి
తాశ్రితభవ। ఖేచరులనుజూచి వారిభయమునుద్రోచివమ్మాగా
చీ। యేల వేయక॥ వోదేవా॥

మాంజీరాగం—అట. ౧౩

కోరలేదయా, వేరేమీయు॥ కోరలేదయా॥
సారసాక్షునీ చరణసేవమాని। సారములేనిసం। సారసౌఖ్య
ములు॥ కోరలే॥

౧. కోరెదరీనరులు। భూరిసంపదాయు, రారోగ్యములుతమ।
కపినిత్యమనినమ్మి। భోరానమాతంౖడి। బొమమూడిమాౖత్రాన।
నీరయ్యేనవియట్టి। నెరవీరుడు నేడు మారణమునొందెనీచేత్రు
టి। మాౖత్రలోగానవేరేమియు॥ కోరలే॥

౨. మానకరోగని, ధానమైనకాయ, మూనివిడువలేక। మాన
వుండుమిగుల। దీనుడగుచుకా మానలమునదహ్యా। మానుడగు
చు నెండ। మావ్రూలవంటిని హీనభోగములాస జేయుచు। నె
న్నటికితుదిముట్టనేరదు॥ కోరలే॥

౩. ఖరనకరాతభీ, కరనేత్రరక్త కే। సరనిష్ఠురధ్వానపరుషభ్రుకు

టిదీర్ఘ। తరళాంత్రమాలాద తురదాంష్ట్రి మైననీ। నరసిం
హాకృతిజూచి వెరువగానిదు। స్త్రరభవాబ్ధికి వె.తుననునీ। చర
ణసేవకు జేసియేలవె॥ కోర॥

౪. శ్రీకరమైనట్టి నీకరముగిరీశ, లోకేశులకునైన। నేకొలం
దిచభయ। మీకవెలగునేని హీనూడమూఢుడ, ప్రాకృతుడను
జడుడ। పామరుడనకనం జేకొనిమదియొత్తమాంగముజేర్చి
తివిచోద్యమయ్యెడుమరి॥ కోర॥

౫. నగులునినునుతింపమరచి। యధోగతి బరతురంచుమిగులప
రితపింతుగాని। సరసభవతరాధసారమానిసం। సరణనాహ్మా
గ్రవై। తరంణికించుకైన. వెరువకురుమద్దాలివంశజ। వెంకటాచ
లదాసనుతమరి॥ కోరలే॥

సురటరాగం—అట ౧౪

చేరునా వెరాతు, సిద్ధికింత్రైనా॥
దారిగానకసం। సారాకాంతారమున। పారామొందకవృథా
పరువులైత్రైతువాడు॥ చేరునా॥

౧. నీగృహాంగణభూమి। నిటలంబుసోకగ। మూగినభక్తిజేప్రమొ
కెకెడినీ। బాగూగానష్టాంగ యోగసంసిద్ధూడై। భోగసంచ
యాపిరాగిమైనగాని॥ చేరునా॥

౨. నీకళ్యాణమయ, నికరవర్ణనములు। ప్రాకటముగనోటబలు
కడేని సాకల్యముగశాస్త్రి। సమితియల్లతుది దాకచదివినవి।
ద్వాంసుడైనగాని॥ చేరునా॥

౩. నియుతమీరజేయు। నిఖిలకృత్యములును। ప్రియభావమునసీక
ర్పింపడేని। నయమొప్పగాభూత దయగల్గిధర్మానిశ్చయబుద్ధి

యగుడాన। శాలియైనగాని॥ చేరునా॥

౪. ఆదరమునసీమ। పాదారవిందాముల్, మోదమొప్పనుది నూదడేని। మేమరశాస్త్రిసం వేదియైధరణిబెం। పూదిమహా తత్వవేదియైనగాని॥ చేరునా॥

౫. వెలయకురుమద్దాలి। వెంకటాచలదాసు వలెనీకథల్ విం చు కొలువడేని। వలనొప్పగాసకల వ్రతములుసలుపుచు, నిలిచిమహాతపో। నిష్ఠూఢైనగాని॥ చేరునా॥

మధ్యమావతిరాగం—ఆది. ౧౫

మందరకుధరాధీరా। మనసిజాసుకుమారా॥
వందితాసురవరా। వారధిగంభీరా॥ మందర॥

౧. పాపవాలీలావిత్రా। పరమపవిత్రాదీపితనీలగాత్రాదివ్యాచ రిత్రా॥ మందర॥

౨. సామగానవినోదా। సంభృతమోదా తామరసాభపాద। దళితాప్తభేదా॥ మందర॥

౩. ఆమ్నాయమంజీరా। అమితోదార నిమ్ననాభికాసార। ని రుపమశూర॥ మందర॥

౪. శతకోటిరవితేజా। జగదేకబీజా జితశాత్రవసమాజ। శ్రితక ల్పభూజా॥ మందర॥

౫. భాసురకురుమద్దాలీ, వరవెంకటాచలా। దాసవరదపరమ। దయాగుణశాలీపి॥ మందర॥

కమాచిరాగం—ఆది. ౧౬

కావవయ్యామమ్ము। దేవా దేవాదిదేవా॥ కావ॥
యేపధిజూచినమా। కేదిదిక్కు-నీవేకావే॥ కావవయ్యా॥

౧. సంతతమూ మనా। యంతరంగమునిన్ను చింతింపనియ్యవే। శ్రీరమాధరాధార॥ కావ॥

౨. కన్నులెప్పుడునిన్ను। గనుగొనునట్లనను మన్నించవేనవ।మ నసిజాకారశూరా॥ కావ॥

౩. వీనులునీకథలు। వినుచుండునట్లునను సం మానింపవేసామ। గానైకలీలాలోల॥ కావ॥

౪. నాలుకయప్పుడునీ। నామముల్ నుడువగ మేలొసంగినన్ను పాలింపవేశ్యామ ధామ॥ కావ॥

౫. విరివిమరువద్దాలి। వెంకటాచలదాసు నరసినట్లునన్ను। నర య తేగరుడగామి సామి॥ కావవయ్యా॥

కళ్యాణిరాగం—అది. ౧౭

వినవేపాండుతనయా। ధృతవినయా విజయకృతానునయా॥ ఘనకీర్తివజ్రకమనీయహారకలితదశదిశాంగ। నాంగసముదయ ॥ విన॥

౧. వినయముతోనిటు। వినుతులుసలిపిన కనిప్రహ్లాదుని। కరము ప్రీతితో। అనుపమానకరుణాలోకనముల, దనువుచుహర్షం॥ బునహరిబలికెను॥ విన॥

౨. మెచ్చితినీమధున్మృదువాగ్రచనకు। నిచ్చెదవరములు నెవ్వైయైననీ। యిచ్చవచ్చినట్లు గోరుకొనమన। నచ్చిరుతపాప డపుడిటులనియెను॥ విన॥

౩. వరములడుగుమని। వంచింపనేల వలదనిసుతిసం। చలనహేతువులు, స్థిరయుగపదసేవఫలందొకర్రరుని గాంచి। కరుణింపుమనియె॥ విన॥

౪. అలిగినిటులు। బలుసతిని నిక్కలభక్తికిహరి। చాలప్రీతిగో
ని యెలమితోననేని। కందునను వెలితి గలుగకుండదయ। గను
గొనియేలెను॥ వన॥

౫. అవ్యయినుపమను। నంతర్వేది దివ్వదేశమున। దిరముగ
నెలకొని, సత్యవ్రతకు దాలి వెంకటాచల। దాసునిరవధిక।
దయనేలుచుండె॥

సురటరాగం—ఆది. ౧౭

మాన్నృశింహస్వామికీ, మంగళం- లోక। మానితఖగగామీకీ
మంగళం॥
భానుకోటిధామీకీ। మానివినుతభూమీకీ। మానితసకలజగ న్మం
డలాంతర్యామీకీ॥ మా॥

౧. శంఖచక్రచాపఖడ్గ। సముదీర్ణ బాహునాకూపుంఖానుపుంఖీ
తవీ స్ఫురద్దయానం। దోహునాకు॥ మా॥

౨. రాకేందుసుందరవీ। రాజితవదనునాకూ। సాకల్యసుగుణ
జాలాసౌభాగ్యసదనునాకూ॥ మా॥

౩. ధీరసన్నుతాంతర్వేద। దివ్యదేశావనునాకూ। అరయకు
రువద్దాల్వెంక। టాచలాదాసావనునాకు॥ మాన్నృశింహా॥
శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

ఆరభిరాగం—దండకం. ౧౮

జయారమారమణగోవింద। జయలక్ష్మీనృశింహా। జయాంభోజజాతా
ద్యజేయోరుమాయీ, జయశ్రీభుజగేంద్రశాయీ జయశ్రీవిహగేంద్ర
యాయీ। జయానందసందోహదాయీ, జయశ్రీపయోరాసికన్యా
నపాయీ। భవక్ష్మావ్యదివ్యప్రసాదంబుచే, నిట్టిప్రస్తోదచారిత్ర, మా

శ్లాఘ్యపాత్రం బగు [illegible] రంబింపు
త్రంబుగాకీర్తనంబు [illegible]
మీరంగబల్। సొంపు జెరంగనిర్మించి నేర్పొప్పగ [illegible]ని ఈ [illegible]సునర్పించితిన్।
ఏనిలోకంబులో నే, [illegible]వరేకాగ్రచిత్త[illegible]లై। మించి। గానంబుగావిం
తు। రానందమొందన్ మరినీవును [illegible]ంచుమా మానవుల్ పుత్రపౌ
త్రాయురారోగ్యసంప। త్సమాయు[illegible] ధన్యులై లోకసం। స్తుత్యులై
యుండగా, మేమురంబొ, దయాదృష్టి చేనాదరింపన్ దగునన్నా। మరిం బ్రే
మస్సీమమై, యొప్ప గానీప్రబంధంబు, యుష్మత్ప్రభావానుబంధంబురం
గత్కృపాభంగురాపాంగ। వీక్షాళినంగీకృతిం జేసి। యాచంద్రతా
రార్కమై। చెల్వుమీరంగ భూచక్రమందొప్పగా జేసి। నీభక్త భక్తున్
ననుం। కుర్నూల్। వెంకటాఖ్యానదాసున్ సదాభీష్టసంసిద్ధునిం। జే
సి రక్షింపవే। శ్రీనృపంచాస్యమూర్తీ। త్రయీపారవర్తీ జగద్గీతకీర్తీ।
హతాప్తప్రజార్తీ, సదామంగళం తే। నమస్తే నమస్తే నమస్తే నమః॥

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీలక్ష్మీనృసింహార్పణమస్తు.

సంపూర్ణము.